# సంపాదకీయం

బుధవారం 03-08-2022


## బీఎస్ఎన్ఎల్ కి ప్యాకేజీ ఊతమిచ్చేనా

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ కు లక్షా 64 కోట్ల ఆర్థిక ప్యాకేజీ అందించాలని ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో నగదు వాటా రూ. 43,964 కోట్లు కాగా, ఇతరేతర రూపాల్లో లక్షా 20 వేల కోట్లు సమకూరుస్తారు. ఇదంతా నాలుగేళ్ల కాలవ్యవధిలో అందిస్తారు. 4జీ స్పెక్ట్రమ్ కేటాయింపు కూడా ఇందులో భాగం. అందరూ ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న 5జీ స్పెక్ట్రమ్ వేలం పూర్తయిన కొన్ని గంటలకే ఈ నిర్ణయం వెలువడింది. ఎయిరిండియా సంస్థను పూర్తిగా టాటాలకు అమ్మిన తరహాలోనే బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ సంస్థలను కేంద్రం వదుల్చుకుంటుందని భావిస్తున్న తరుణంలో ప్యాకేజీ ప్రకటన చాలామందిని సంతోషపరిచిందనడంలో సందేహం లేదు. అయితే ఈ ప్యాకేజీ తులసి తీర్థంగా మిగులుతుందా, సంస్థకు జవసత్వాలిస్తుందా అన్నది ముమ్ముందు తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఛత్రఛాయలో ఉండే టెలిఫోన్ విభాగం నుంచి మహానగరాల్లో కార్యకలాపాల కోసం 1986లో ఎంటీఎన్ఎల్ పేరిట ఒక లిమిటెడ్ కంపెనీని ఏర్పాటుచేసిన చాన్నాళ్లకు… అంటే 2000 సంవత్సరంలో బీఎస్ఎన్ఎల్ ఏర్పడింది. ఎంటీఎన్ఎల్ ఎటూ మొదటినుంచీ నష్టాలతోనే సాగుతోంది. అయితే బీఎస్ఎన్ఎల్ ప్రాభవం అడుగంటడానికి కర్ణుడి చావుకు ఉన్నన్ని కారణా లున్నాయి. టెలికాం రంగంలో గుత్తాధిపత్యం ఉన్న రోజుల్లో ఓ వెలుగు వెలిగిన టెలిఫోన్ విభాగం బీఎస్ఎన్ఎల్‌గా మారి, ప్రైవేటు ఆపరేటర్లతో పోటీపడవలసి వచ్చాక క్షీణించడం మొదలుపెట్టిందని తీర్మానించడం తొందరపాటవుతుంది. దాన్నొక సంస్థగా మార్చాక వృత్తి రంగ నిపుణులకు అప్పజెప్పి, సమర్థవంతంగా పోటీని ఎదుర్కొనేందుకు సంసిద్ధం చేయాల్సిందిపోయి కేంద్రం యధావిధిగా పెత్తనం చలాయించడం బీఎస్ఎన్ఎల్‌కు శాపంగా మారింది. ఇప్పుడు టెలికాం రంగంలో మెరుస్తున్న సంస్థలతో పోలిస్తే అనుభవంలోనూ, వనరుల్లోనూ బీఎస్ఎన్ఎల్ ఏమాత్రం తీసిపోదు. కానీ ప్రభుత్వ రంగ సంస్థ అయివుండి కూడా సకాలంలో నిర్ణయాలు తీసుకోలేక, వాటిని సక్రమంగా అమలు చేయలేక అది బోర్లాపడింది. అంతక్రితంతో పోలిస్తే లాభాలొస్తున్న మాట నిజమే అయినా గత మూడేళ్లుగా బీఎస్ఎన్ఎల్ నష్టాలు దాదాపు రూ. 30,000 కోట్లు.ఇప్పుడు టెలికాం రంగంలో 5జీ మోత మోగిస్తోంది. ప్రపంచంలో ఇప్పటికే 60 దేశాలు ఆ సర్వీసులు ప్రారంభించాయి. మన దేశంలో 5జీ స్పెక్ట్రమ్ వినియోగదారులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడానికి ఒకటి రెండేళ్లు పడుతుంది. ఇలాంటి తరుణంలో బీఎస్ఎన్ఎల్‌కు అందిస్తున్న 4జీ వల్ల ఏమంత ప్రయోజనం ఉంటుందన్నది చూడాల్సి ఉంది. 2016లోనే ప్రైవేటు సంస్థలు 4జీ స్పెక్ట్రమ్ దక్కించుకుని వినియోగదారుల్లో 98 శాతంమందిని చేజిక్కించుకున్నాయి. దేశంలో వైర్‌లెస్, వైర్‌లైన్ సేవలు రెండింటినీ కలుపుకొంటే మొత్తంగా 110 కోట్లమంది వినియోగదారులుంటే అందులో బీఎస్ఎన్ఎల్ వాటా ప్రస్తుతం 12 కోట్లు. అంతక్రితం గ్రామీణ ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ హవా ఉండేది. కానీ రాను రాను అది కూడా క్షీణించింది. ఇప్పుడు గ్రామీణ వినియోగదారుల్లో బీఎస్ఎన్ఎల్ వాటా ఏడు శాతం. ఇది ఉద్దేశపూర్వకంగా సంస్థను నీరుగార్చడంవల్ల వచ్చిన ఫలితం. వీఆర్ఎస్ అమలు చేయడం మొదలెట్టాక సిబ్బంది కొరత ఏర్పడి చురుగ్గా సేవలందించే స్థితి మందగించింది. ఒకప్పుడు 1.65 లక్షలమంది ఉద్యోగులతో కళకళ లాడిన సంస్థలో వారి సంఖ్య 64,536కి పడిపోయింది. బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ విలీనం గురించిన చర్చోపచర్చలే దశాబ్దంపాటు సాగాయి. ఇప్పటికీ అవి వేర్వేరుగానే ఉంటున్నాయి. కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడే 4జీ స్పెక్ట్రమ్ గురించి బీఎస్ఎన్ఎల్ ఆత్రుత పడింది. దాన్ని వేలం వేసే సమయానికి ఎన్‌డీఏ ప్రభుత్వం వచ్చినా బీఎస్ఎన్ఎల్‌కు 4జీ దక్కలేదు. 4జీకి అవసరమైన పరికరాల కొనుగోలుకు కావాల్సిన రూ. 25,000 కోట్లు సమకూర్చడం ఎలా అన్న ఆలోచనలోనే ఏళ్లు గడిచిపోయాయి. ఈ జాప్యం ప్రైవేటు సంస్థల లబ్ధి కోసమేనని సిబ్బంది సంఘాలు ఆరోపించినా జవాబిచ్చినవారు లేరు. 2019 అక్టోబర్‌లో సంస్థను గట్టెక్కించడానికి కేంద్రం ప్యాకేజీ ప్రకటించింది. ఆ తర్వాత అక్కడక్కడ 4జీ సేవలు ప్రారంభించగలిగింది. కానీ పూర్తి స్థాయి 4జీ సేవలకు గ్రీన్‌సిగ్నల్ రావడానికి మరో మూడేళ్లు పట్టింది. పూర్తి స్థాయి సేవలు వినియోగదారులకు అందడానికి మరెంత సమయం పడుతుందో? 2019లో ప్యాకేజీ ప్రకటించాక సంస్థ నష్టాలు క్రమేపీ తగ్గడం మొదలయ్యాయి. 2019?20లో రూ. 15,500 కోట్లుగా ఉన్న నష్టం నిరుడు రూ. 7,441 కోట్లకు పరిమితమైంది. బీఎస్ఎన్ఎల్‌కు పూర్వ వైభవం వస్తుంది. లాభార్జనే ధ్యేయంగా పనిచేసే ప్రైవేటు సంస్థలు ఈనాటికీ గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నాయి. వాటి టారిఫ్‌లు గ్రామీణులు అందుకోలేని స్థితిలో ఉంటున్నాయి. దేశంలో విస్తృతంగా టవర్లు, ఇతర వనరులు ఉన్న సంస్థల్లో ఇప్పటికీ అగ్రగామి బీఎస్ఎన్ఎల్ అనడంలో సందేహంలేదు. వేగవంతంగా నిర్ణయాలు తీసుకోవడం, తీసుకున్న నిర్ణయాలను చురుగ్గా అమలు చేయడం, లక్ష్య సాధనపై సర్వశక్తులూ కేంద్రీకరించడం వంటివి చేస్తే ఆ సంస్థ మళ్లీ పట్టాలెక్కుతుంది. ఉద్దేశపూర్వకంగా దానికి బ్రేకులు వేయాలని చూస్తే ఎప్పటిలానే నిస్తేజంగా మిగిలిపోతుంది. సంస్థను ప్రాణప్రదంగా చూసుకుంటూ సిబ్బంది అప్రమత్తంగా ఉంటే దాన్ని లాభాల బాటకు మళ్లించడం కష్టమేమీ కాదు.

# కమలంపై కస్సుబుస్సులాడుతున్న రైతులు

విజయవాడ, ఆగస్టు 2, ఏపీ బీజేపీ ఏదో అనుకుంటే ఇంకేదో అవుతోందా? రాజధాని అమరావతి విషయంలో బీజేపీని అక్కడి రైతులు ఎందుకు తప్పు పడుతున్నారు? ప్రతికూల రాజకీయ వాతావరణంలో పాదయాత్రతో కమలనాథులకు ప్రయోజనం ఉందా? అమరావతి ప్రాంతంలో చేపట్టిన పాదయాత్రలో ఏపీ బీజేపీ నేతలకు ఎదురైన అనుభవం ఇది. ఏపీ రాజధాని విషయంలో బీజేపీకి నేతలకు క్లారిటీ ఉందో.. లేక అక్కడి రైతులకు స్పష్టత ఉందో కానీ.. వీర్రాజును నిలదీసిన ఉదంతం మాత్రం అనేక ప్రశ్నలకు వేదికగా నిలుస్తోంది. ఏపీ ఏకైక రాజధాని అమరావతి అనే నినాదాన్ని బీజేపీ అందుకున్నా.. రాజధాని గ్రామాల ప్రజలు ఆ పార్టీపై గుర్రుగా ఉన్నారనడానికి ఈ ఘటన అద్దం పడుతోంది. మూడు రాజధానుల ప్రకటన వచ్చాక ఉద్యమించిన ఇక్కడి రైతులు.. బీజేపీపై ఆశలు పెట్టుకున్నారు. టీడీపీ విపక్షానికి పరిమితం కావడంతో బీజేపీనే ఏదైనా చేస్తుందని ఆశించారు. కానీ.. తమ ఆశలకు.. ఆశయాలకు భిన్నంగా కాషాయ పార్టీ ఉందని చాలా గుర్రుగా ఉన్నారు. అదే బీజేపీ పాదయాత్రలో బయట పడిందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.రాజధాని రైతులు ఉద్యమించిన తొలి నాళ్లల్లో కృష్ణా-గుంటూరు జిల్లాలకు చెందిన కొందరు బీజేపీ నేతలు కలిసి సంఘీభావం తెలియజేశారు. అప్పటి ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మి నారాయణ లీడ్ తీసుకునేందుకు చూశారు. ఆ ఉద్యమాన్ని బేస్ చేసుకుని రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడానికి ప్రయత్నించారు. అయితే రైతులు ఆశించిన స్థాయిలో ఆ పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకత్వాల నుంచి మద్దతు లేదనే భావన వారిలో బలంగా పాతుకుపోయింది. ముఖ్యంగా రాజధాని అనేది రాష్ట్రాల పరిధిలోకి వస్తుందని కేంద్రం చేసిన ప్రకటనలు కావచ్చు.. వివిధ సందర్భాల్లో సోము వీర్రాజు, జీవీఎల్, విష్ణువర్ధన్ రెడ్డి వంటి నేతలు చేసిన కామెంట్స్ కావొచ్చు.. స్థానిక రైతులకు ఆగ్రహం కలిగించాయి. అప్పట్లో రాజధాని రైతులకు అండగా పాదయాత్ర చేద్దామని జనసేనాని పవన్ కళ్యాణ్ భావించినా.. మిత్రపక్షంగా ఉన్న బీజేపీనే ఆయన ప్రయత్నాన్ని అడ్డుకుందనే ప్రచారం జరిగింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రాజధాని ప్రాంతంలో పర్యటించాలని భావించినా.. దానినీ బీజేపీ రాష్ట్ర నాయకత్వం అడ్డుకుందనే చర్చ సాగింది. ఇవన్నీ రాజధాని రైతుల్లో బీజేపీ పట్ల వ్యతిరేకత పెంచాయన్నది రాజకీయ విశ్లేషకుల మాట.ఆ తర్వాత బీజేపీ గొంతు సవరించుకుని ఒకే రాజధాని అనే నినాదాన్ని టేకప్ చేసినా.. ఇక్కడి రైతులకు అంతగా కనెక్ట్ కాలేదు. ఈ ప్రాంతంలో కేంద్ర సంస్థలు ఏర్పాటు చేయాలని బీజేపీ ఎంపీ ఉఎఒ గట్టిగా డిమాండ్ చేసి.. రాజధాని రైతులను కలిసి మాట్లాడారు. తర్వాత దానిని అడ్వాంటేజ్‌గా మార్చుకుని స్థానిక నాయకత్వం ముందుకు తీసుకెళ్ల లేకపోయింది. అందుకే రాజధాని గ్రామాల్లో చేపట్టిన పాదయాత్రలో వీర్రాజుకు చుక్కెదురైందని అభిప్రాయ పడుతున్నారు. బీజేపీపైనా.. సోము వీర్రాజు వైఖరిపైనా తమలో ఉన్న అభిప్రాయాన్ని ఆయన ముఖం మీదే అడిగేశారు. దాంతో కమల నాథులు కంగుతిన్నారు.తాజా ఘటన తర్వాత బీజేపీ కూడా ఆలోచనలో పడినట్టు తెలుస్తోంది. రాజధాని రైతులకు బీజేపీలోని ఏయే నేతలపట్ల సాఫ్ట్ కార్నర్ ఉందో.. వారితో ఎక్కువగా పర్యటనలు చేపడితే బాగుంటుందని లెక్కలేస్తున్నారట. ఈ క్రమంలో మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ పేరు చర్చల్లోకి వచ్చిందట. గతంలో ఆయన సంఘీభావ ఉద్యమాలు చేసి ఉండటంతో.. ఆయన ఫీల్డ్‌లోకి వస్తే ప్రతిఘటన ఉండబోదని అనుకుంటున్నారట. మొత్తానికి జనంతో జాగ్రత్తగా ఉండాలని తాజా ఘటనతో కమలనాథులకు గట్టిగానే బోధపడినట్టు ఉంది.

# మరో వివాదంలో బాలినేని



ఒంగోలు, ఆగస్టు 2,కాంట్రవర్సీలకు ఆయన కేరాఫ్ అడ్రస్సా..? ఆయన ప్రకటనలు ప్రత్యర్థులకు ఆయుధంగా మారుతున్నాయా? స్వపక్షాన్ని ఆయనే ఇరుకున పెడుతుంటారా? ఆ మధ్య సొంత వాళ్లే తనపై కుట్ర చేస్తున్నారని చెప్పి కలకలం రేపితే.. తాజాగా తనలోని కళాపోషణను బయట పెట్టుకున్నారా? ఆయన వైఖరితో సొంత పార్టీ వాళ్లే తల పట్టుకుంటున్నారా? ఇంతకీ ఎవరా నాయకుడు? ఏమా కథా?మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి. మాటలో తడబాటు లేదు. తొత్తపాటు కనిపించలేదు. ఆయనలోని కళాపోషణ ఎలాంటిదో అందరికీ అర్థమైంది. అప్పట్లో పేకాట కోసమే స్పెషల్ ఫ్లయిట్‌లో రష్యా వెళ్లారని ప్రచారం జరిగింది. ఫొటోలు బయటకొచ్చాయి. అప్పుడే రచ్చ రచ్చ అయింది. తాజాగా చికోటి ప్రవీణ్ ఉదంతంలో బాలినేని పేరు చర్చకు రావడంతో మీడియా ముందుకు తడుముకోకుండా తన అలవాటును బయటపెట్టేశారు. ఈ కామెంట్స్ ఆయనకు చిన్నవిగా కనిపించొచ్చు. కానీ.. పొలిటికల్ సర్కిళ్లలో అవే హాట్ టాపిక్‌గా మారాయి. తన చుట్టు మరోసారి చర్చకు ఆస్కారం కల్పించారు ఈ మాజీ మంత్రి.వైసీపీలో ద మోస్ట్ కాంట్రవర్సీ నాయకుడు ఎవరు అంటే తడుముకోకుండా చెప్పే పేర్లలో ఒకరు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి. వైఎస్ కుటుంబానికి బంధువు. మొన్నటి కేబినెట్ పునర్ వ్యవస్థీకరణలో మంత్రివర్గంలో చోటు కోల్పోయారు. పేకాటలో బాలినేనిది పెద్ద హ్యాండే అన్నది ప్రకాశం జిల్లాలో వినిపించే మాట. అది ఆయన వ్యక్తిగత వ్యవహారమే అయినప్పటికీ.. మంత్రిగా పనిచేసి ఉండటం.. ప్రస్తుతం ఎమ్మెల్యే కావడం.. అధికారపార్టీలో సీనియర్‌గా కొనసాగడంతో ఫోకస్ పెరిగిపోయింది. దీనికితోడు క్యాసినోకు వెళ్తానని.. పేకాట ఆడతానని మీడియా ముందే చెప్పడం ప్రత్యర్థుల చేతికి ఆయుధం ఇచ్చినట్టు చర్చ జరుగుతోంది. చికోటి ప్రవీణ్‌తో సంబంధాలు లేవని చెప్పినా.. ఒక ప్రజాప్రతినిధిగా ఉండి పేకాట ఆడతానని చెప్పుకోవడం తమకు ఇబ్బందిగా మారిందని అధికారపార్టీ వర్గాల వాదన. విలాస పురుషుడిగా బాలినేనికి పార్టీ ఇన్నర్ సర్కిళ్లలో ముద్ర ఉంది. ఆపై ఇలాంటి ఓపెన్ స్టేట్‌మెంట్స్‌తో సర్కార్‌ను నేరుగా ఇరుకున పెట్టడవే అని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయట. అయినప్పటికీ.. బాలినేనికి ఇది కొత్తకాదు. ఆ మధ్య సొంత పార్టీ నాయకులే తనపై కుట్ర చేస్తున్నారని సంచలనం రేపారు. అలా కుట్ర చేస్తున్న వారి వివరాలు బయట పెడతానని చెప్పారు. దీంతో బాలినేని వ్యాఖ్యలను ఖండించాలో.. సమర్థించాలో అర్థంకాక పార్టీ పెద్దలు తల పట్టుకుంటున్నారట.మంత్రి పదవి నుంచి తప్పించినప్పుడు కూడా అందరి కంటే ఎక్కువగా హంగామా సృష్టించింది బాలినేనే. సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వాళ్లు రెండు మూడు దఫాలు వెళ్లి అనునయించే ప్రయత్నం చేసినా ససేమిరా అన్నారు. చివరకు సీఎం జగన్ రంగంలోకి దిగి మాట్లాడితేకాని బాలినేని మెత్తబడలేదు. వీటికి తోడు ప్రకాశం జిల్లాలోని మిగిలిన ముఖ్య నేతలతో మాజీ మంత్రికి సఖ్యత తక్కువే. అందుకే బాలినేని వైఖరి వల్ల జిల్లాలో పార్టీకి ఇబ్బంది అవుతోందన్న చర్చ వైసీపీ వర్గాల్లో జరుగుతోంది. ఆయన మాత్రం అవేమీ పట్టనట్టు తన స్టయిల్ తనదే అన్నట్టు ముందుకెళ్తూ కాంట్రవర్సీకి కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నారు.

# కొత్త సమీకరణాలకు తెర..?

ఒంగోలు, ఆగస్టు 2, ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలు , రాజకీయ సమీకరణాలు వేగంగా మరి పోతున్నాయా? కొత్త కొత్త మార్పులు చోటుచేసుకుంటున్నాయా? ఇంతవరకు ఓ లెక్క ఇక పై ఇంకో లెక్క అన్నరీతిగా రాష్ట్ర రాజకీయాలను కొత్తమలుపు తిప్పే విధంగా ప్రదాన రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్నాయా ? అంటే అవుననే సమాధానమే వస్తోంది. అధికార వైసీపీ ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, సంక్షేమ పథకాలపైనే దృష్టిని కేంద్రీకరించారు. నీట ముంచినా, పాల ముంచినా, 'మీటదే' భారం అన్నవిధంగా ఆయన ముందుకు సాగుతున్నారు.అయితే, కొంచెం ఆలస్యంగానే అయినా, రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, ఒక చేత్తో మీటలు నొక్కుతో మరో చేత్తో రాష్ట్ర అభివృద్ధి పీక నొక్కుతున్నారని గ్రహించారు. అందుకే, ముఖ్యమంత్రి అలోచనలు, అంచనాలతో సొంత పార్టీ నేతలే విభేదిస్తున్నారు. మరో వంక ప్రధాన ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం జగన్ రెడ్డి ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధాలను ఎండగడుతూ జనంలోకి దూసుకు పోతోంది, మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ కార్యదర్శి, మాజీ మంత్రి లోకేష్ ప్రజాందోళనలలో ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు, ముందుకు పోతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు నాయుడు చేస్తున్న పర్యటనలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మరో వంక జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కౌలు రైతుల భరోసా యాత్ర పేరిట రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతుల కుటుంబాలకు ఆర్థిక అందచేస్తున్నారు. అలాగే, దసరా పండగ తర్వాత బస్సు యాత్రకు పవన్ కళ్యాణ్ సిద్దమవుతున్నారు. ఇక బీజేపీ విషయానికి వస్తే,నిజానికి రాష్ట్రంలో బీజేపీ బలం కాదు కదా కనీసం ఉనికిని చాటుకునే మందం ఓటు కూడా లేదు. అయినా రాష్ట్ర రాజకీయాల్లో బీజేపీకి ఎంతో కొంత ప్రాధాన్యత ఉందంటే అందుకు కారణం ఏమిటో వేరే చెప్పనక్కరలేదు. జాతీయ స్థాయిలో బీజేపీకి ఉన్న బలం కారణంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ కు లేని గుర్తింపు గౌరవం బీజేపీకి దక్కుతున్నాయి. అయితే, బీజేపీ జాతీయ నాయకత్వం రాష్టంలో పాగా వేసేందుకు ఎప్పటికప్పుడు కొత్త కొత్త ప్రయోగాలు చేస్తోంది. రాష్ట్రపతి ఎన్నిక ఇతరత్రా అవసరాల దృష్ట్యా ఇంతవరకు వైసీపీతో బీజేపీ రహస్య ప్రేమను చూపించింది. ఆ విధంగా,ఇంతవరకు జగన్ రెడ్డి ప్రభుత్వం గండ్ల నుంచి బయటపడుతూ వచ్చిందనేది కాదనలేని నిజం. ఇటీవల కాలంలో,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ముచ్చటగా మూడేళ్ళుగా సాగుతున్న హనీమూన్ ముగింపుకు చేరుకున్న సంకేతాలు స్పష్టమవుతున్నాయి. మరో వంక రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత పతాక స్థాయికి చేరుకుంటోంది. ఈ అన్నిటినీ మించి ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలంటే, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న అనుభవం అవసరమనే విషయాన్ని ప్రజలు గుర్తించారు. ఈ నేపధ్యంలో, రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా రాజకీయ పునరేకీకరణ జరుగుతోందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. బీజేపీ జాతీయ నాయకత్వం కూడా రాజకీయ విభేదాలు ఎలా ఉన్నా, చంద్రబాబు 'విజన్' ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమనే నిర్ణయానికి వచ్చిందని, రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అందుకే, ఇంత కాలం రాజదాని విషయంలో జోక్యం చేసుకోని బీజేపీ ఇప్పుడు జగన్ రెడ్డి ప్రభుత్వం మూడు రాజధానుల ముదనష్టపు ఆలోచనకు వ్యతిరకంగా ప్రత్యక్ష కార్యాచరణకు దిగిందని అంటున్నారు. నిజమే, మొదటి నుంచి కూడా బీజేపీ ' ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి' అనే అంటున్నా, జగన్ రెడ్డి మూడు ముక్కలాటను అడ్డుకునే ప్రయత్నం జరగలేదు. పైపైచ్చు రాజధాని నిర్ణయించుకునే హక్కు రాష్ట్రానిదే అని కూడా చెప్పింది. కానీ, ఇప్పుడు రాష్ట్ర బీజేపీ అమరావతి పాదయాత్ర చేపట్టింది. జగన్ రెడ్డి ప్రభుత్వం ఆర్థిక తప్పిదాలను ఎత్తి చూపుతూ హెచ్చరికలు చేస్తోంది.

## రేకుల షెడ్డులోనే ఇంకా జీవనం

కడప, ఆగస్టు 2, ఏడాదైనా అన్నమయ్య రిజర్వాయర్ వరద బాధితులు ప్రభుత్వ హామీలకు నోచుకోలేదు. దాతలు నిర్మించిన రేకుల షెడ్డులోనే నేటికీ జీవనం సాగిస్తున్నారు. ఎప్పుడు వరద వస్తోందో తెలియక బిక్కుబిక్కుమంటు కాలం గడుపుతున్నారు. అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసి బహుదా నదికి గతేడాది నవంబర్ 19న వరదలు పోటెత్తడంతో అన్నమయ్య రిజర్వాయర్ కట్టలు తెగి 25 గ్రామాలు నీట మునిగిపోయాయి. ప్రధానంగా పులపత్తూరు, మందపల్లి, రామచంద్రాపురం, గుండ్లూరు, శేషమాంబపురం, తొగూరుపేట గ్రామస్తులు సర్వస్వం కోల్పోయారు. అన్నమయ్య రిజర్వాయర్ పరీవాహక ప్రాంతాల్లో ప్రొటెక్షన్‌వాల్ నిర్మిస్తామని సిఎం తన పర్యటనలో భరోసా ఇచ్చారు. అలాగే ఇళ్ల స్థలాలు, మౌలిక వసతులు, ఇసుక మేటలు తొలగిస్తామని హామీ ఇచ్చారు. నేటికీ ఒక్క అడుగు ముందుకు పడలేదు.పులపుత్తూరు, మందపల్లి గ్రామాలకు మూడు లేఅవుట్లలో 446 ఇళ్లకు స్థలాన్ని ఎంపిక చేశారు. మొదటి లే అవుట్ 301 ఇళ్ల స్థలాలకు వాస్తుదోషం పేరుతో రెండు సామాజిక తరగతులు ససేమిరా అనడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. అన్నమయ్య వరద ప్రభావిత ప్రాంతాల్లో 855 నుంచి 1000 ఎకరాల్లో ఇసుక మేటలు, వరద వ్యర్థాలు పేరుకుపోయాయి. వీటిని తొలగించేందుకు కలెక్టర్ కార్యాలయం చుట్టూ వరద బాధితులు పలుమార్లు తిరగడంతో జెసిబిల సహాయంతో ఇసుక మేటలను కుప్పలుగా పోశారు. అయితే ఇసుకను తరలించడానికి ఉద్దేశించిన ట్రక్కుల పర్యవేక్షణ కొరవడడంతో సుమారు 500 ఎకరాల్లో ఇసుక కుప్పలు దర్శనమిస్తున్నాయి.

# ఐపీఎస్ ల మధ్య కోల్డ్ వార్

కర్నూలు, ఆగస్టు 2,ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఐపీఎస్ అధికారుల మధ్య కోల్డ్ వార్ నడుస్తోందా? ఖాకీల బదిలీలు వారి మధ్య చిచ్చు పెట్టాయా? సమస్య డీజీపీ దగ్గరకు వెళ్లిన తర్వాత ఏం జరిగింది? ఈయన సిద్ధార్థ కౌశల్. కర్నూలు జిల్లా ఎస్పీ. ఈయనేమో రఘువీర్‌రెడ్డి. నంద్యాల జిల్లా ఎస్పీ. ఇద్దరు అధికారుల మధ్య పోలీసుల బదిలీలు పెద్ద వివాదానికి దారితీశాయి. అది పోలీస్ శాఖలో పెద్ద చర్చగా మారింది. సమస్య శ్రుతిమించకుండా పోలీస్ బాస్‌లు ఎలా పరిష్కరిస్తారన్నది ప్రస్తుతం ఆసక్తిగా ఉంది. ఏఎస్ ఐ నుంచి కానిస్టేబుల్ వరకు దాదాపు 66 మందిని బదిలీ చేస్తూ కర్నూలు ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఉత్తర్వులు ఇచ్చారు. అయితే అది తన పరిధిలోని కర్నూలు జిల్లాకే పరిమితం కాకుండా.. పొరుగునే ఉన్న నంద్యాల జిల్లా నుంచి కొందరిని కర్నూలు జిల్లాకు.. కర్నూలు జిల్లా నుంచి మరికొందరిని నంద్యాల జిల్లాకు ట్రాన్స్ ఫర్ చేశారు. ఇదే సమస్యకు కేంద్రంగా మారింది. తమ జిల్లాలో కూడా కర్నూలు ఎస్పీనే బదిలీలు చేయడాన్ని నంద్యాల ఎస్పీ రఘువీర్‌రెడ్డి తప్పు పట్టారట. అంతేకాదు.. కర్నూలు జిల్లాకు బదిలీ అయిన నంద్యాల పోలీసులను రిలీవ్ చేయలేదట. అలాగే కర్నూలు జిల్లా నుంచి బదిలీపై వచ్చిన వాళ్లను నంద్యాల జిల్లాలో విధుల్లోకి తీసుకోలేదట. సిబ్బంది ట్రాన్స్‌ఫర్లపై ఒక్క మాట చెప్పకుండా.. చర్చించకుండా.. ఏకపక్షంగా బదిలీ చేయడాన్ని డిపార్ట్‌మెంట్‌లోనూ ప్రశ్నిస్తున్నట్టు సమాచారం.కర్నూలు ఎస్పీ సిద్ధార్థకౌశల్ ఉత్తర్వులపై డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డికి ఫిర్యాదు చేశారట నంద్యాల ఎస్పీ రఘువీర్‌రెడ్డి. దాంతో ఆ సమస్య ఏంటో పరిశీలించి? పరిష్కరించాలని కర్నూలు రేంజ్ పరిధిలోని ఉన్నతాధికారికి సూచించారట డీజీపీ. ఇక్కడే సమస్య మరో మలుపు తిరిగినట్టు తెలుస్తోంది. బదిలీల వ్యవహారం పక్కన పెట్టి.. సమస్యను తన దృష్టికి తీసుకురాకుండా నేరుగా డీజీపీకి ఫిర్యాదు చేయడంపై ఆ అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారట. పోలీస్ శాఖలో ఇది మరో రగడను రాజేసినట్టు సమాచారం. దీనిపై ఖాకీ వర్గాల్లోనే రకరకాలుగా చర్చ జరుగుతోందట. సమస్య వస్తే జిల్లా స్థాయిలో ఐపీఎస్‌లకు చెప్పుకొంటారని.. అదే ఐపీఎస్‌ల మధ్యే ఇబ్బందులు వస్తే ఎవరికి చెబుతారని కొందరు ప్రశ్నిస్తున్నారట.ఈ సమస్యను ఎలా తెగ్గొడతారో కానీ.. బదిలీ అయిన సిబ్బంది పరిస్థితి గందరగోళంలో పడింది. కర్నూలు జిల్లాలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఒకరిని ఏఎస్ ఐగా పదోన్నతి కల్పించి నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో పోస్టింగ్ ఇచ్చారు ఎస్పీ సిద్దార్థ కౌశల్. తాజా గొడవలో ఆ బదిలీ డైలమాలో పడింది. జిల్లాల విభజన తర్వాత .. ఎక్కడికక్కడ ఊఆలు వచ్చేశారు. వాళ్ల పరిధిలోనే పరిపాలన సాగుతోంది. కానీ.. సాంకేతికంగా కొన్ని చిక్కుముళ్లు అలాగే ఉండిపోయాయో ఏమో.. తాజా ఘటన పోలీస్ శాఖలోనే పెద్ద చర్చగా మారింది. మరి.. ఇద్దరు జిల్లా స్థాయి అధికారుల మధ్య తలెత్తిన సిబ్బంది ట్రాన్స్‌ఫర్ల సమస్యను ఎలా పరిష్కరిస్తారో చూడాలి.

# బుగ్గనకు షాక్...



కర్నూలు, ఆగస్టు 2, గడపగడపకూ మన ప్రభుత్వం అంటూ మంత్రులు, ఎమ్మెల్యేలూ ఎంత తిరుగుతున్నా వారికి జనం నుంచి నిరసనలే తప్ప ఆదరణ కానరావడం లేదు. తాజాగా జగన్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేక నిరసన సెగ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కు గట్టిగా తగిలింది.ఎంతైనా ఆర్థిక మంత్రి కదా.. అడ్డగోలుగా నిబంధనల కళ్లు గప్పి మరీ రాష్ట్రానికి అప్పులు తీసుకువచ్చిన మంత్రి కదా.. అలాగే జనాన్ని కూడా తన గణిత ప్రావీణ్యతతో ప్రజలను నమ్మించేయగలనని భావించారు. కానీ ఆయనకు ఆ గణాంకాలతోనే గట్టి క్లాస్ తీసుకుంది ఓ మహిళ. వివరాలిలా ఉన్నాయి. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంత్రి బుగ్గన రాజేంద్ర ప్రసాద్ కర్నూలు జల్లా డోన్ నియోజకవర్గంలో పర్యటించారు.30వ వార్డులోని ఓ మహిళ ఇంటికి వెళ్లిన ఆయన ఆమెకు ప్రభుత్వ పరంగా అందిన లబ్ధిని అంకెలతో సహా వివరించారు. అయితే ఆమె ప్రభుత్వం చేసిందేముందని, ఇందులో ఘనత ఏముందని ఎదురు ప్రశ్నించింది. దీంతో ఆమెకు మరింత వివరంగా చెప్పేందుకు ప్రయత్నించిన జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాల కారణంగా ఆమె కుటుంబానికి 98 లక్షల 140 రూపాయలు ముట్టిందని లెక్కలు వేసి మరీ వివరించారు.దీంతో ఆ మహిళ జగనన్న చేదోడు పథకం కోసం దరఖాస్తు చేసుకుంటే ఇంత వరకూ తమకు అది రాలేదని నిలదీశారు. అంతే కాకుండా తన కుటుంబానికి 98140 రూపాయలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా రావడంలో ప్రభుత్వం గొప్పేముందని ఎదురు ప్రశ్నించారు. ఇచ్చింది లక్ష లోపు.. పన్నుల రూపంలో వసూలు చేసిందిరెండు లక్షల పైమాటేనని ఆమె గణాంకాలతో సహా వివరించారు. కంగు తిన్న మంత్రి బుగ్గన ధరల పెరుగుదల, పన్నుల వాత తమ ప్రభుత్వం ఒక్కటే కాదనీ దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలోనూ ఈ పరిస్థితి ఉందనీ వివరణ ఇచ్చుకున్నారు. అయితే ఆమె చెత్త పన్ను, ఈ పన్ను, ఆ పన్నూ ఏమిటంటూ నిలదీశారు. దీంతో బుగ్గన అసహనం వ్యక్తం చేస్తూ అక్కడి నుంచి కదిలారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

కౌతాళం మండల కేంద్రంలో శ్రావణ మాసంలో వచ్చే పండుగ నాగులచవితి పండుగ మంగళవారం బయటి గెరి మరెమ్మ దేవాలయం ప్రక్కన పండుగ సందర్భంగా మహిళలు గ్రామ ప్రజలు పుట్టలో పాలు వేసి ప్రత్యేక పూజల అనంతరం నైవేద్యాలు సమర్పిస్తారు.నాగుపాము విగ్రహాలకు నీటితో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ఈ పండుగను సంబరాలుగ జరుపుకుంటున్నారు.పురాణాలలో నాగుపాము క్షేత్రం పాలకుడని క్షేత్రం అంటే వ్యవసాయం అని పంటలకు నష్టం జరగకుండా కాపాడుతారు కాబట్టి నాగ దేవతల కి ఒక ప్రత్యేకమైన రోజు శ్రావణ మాసంలో వచ్చే పంచమి నాగుల పంచమి జరుపుకుంటున్నారు. అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వరదలతో చదువుల ఆగమాగం

ఏలూరు, ఆగస్టు 2, గోదావరి వరద విద్యార్థుల భవిష్యత్‌ను అగమ్యగోచరంగా మార్చేసింది. వరద ఉధృతికి విలీన మండలాలైన కుక్కునూరు, వేలేరుపాడులో పాఠశాలల భవనాలు చాలా వరకు దెబ్బతిన్నాయి. ముంపు బాధితులు గ్రామాలను ఖాళీ చేసి పునరావాస కాలనీల్లో తలదాచుకోవడంతో గడిచిన 20 రోజులుగా విద్యార్థులు చదువుకు దూరమ య్యారు. గ్రామాలకు ఎప్పుడు వెళ్తారో, విద్యార్థులు చదువు ప్రారంభించేదెప్పుడో తెలియని అయో మయం నెలకొంది. వేలేరుపాడు మండలంలో 54 పాఠశాలలు ఉండగా 2,400 మంది విద్యార్థులు చదువుతున్నారు. గోదావరి వరదలకు గ్రామాలన్నీ ముంపునకు గురికావడంతో అక్కడి ప్రజలంతా పునరావాస కాలనీలకు చేరారు. వరదలకు పాఠశా లల భవనాలు సైతం నీట మునిగాయి. దీంతో పిల్లలు కూర్చునే బెంచీలు, విద్యార్థుల కోసం ఉపయోగించే ఇతర సామగ్రి, రికార్డులు మొత్తం దెబ్బతిన్నాయి. ఇప్పటికీ కొయిదా, కట్కూరు, రుద్రమ్మకోట, రేపాకగొమ్ము, వేలేరుపాడు, నాగులగూడెం, ఎర్రబోరు వంటి పలు గ్రామాల్లోని రోడ్లు, ఇళ్లు బురదతో నిండిపోయాయి. దీంతో ఇప్పట్లో ఇళ్లకు వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. గ్రామాల్లోని పాఠశాలలు సైతం తెరిచే పరిస్థితి లేకుండాపోయింది. ఇప్పటికీ వేలేరుపాడు మండలంలో 32 పాఠశాలలు ఇంకా తెరుచుకోలేదు. కుక్కునూరు మండలంలో 65 స్కూల్స్ ఉండగా, 4,045 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ మండలంలోని గొమ్ముగూడెం, దాచారం ఎస్‌సి కాలనీ, కుక్కునూరు 'ఎ' బ్లాక్ కౌండిన్యముక్తి, మాధవరం గుప్ప, ఎల్లప్పగూడెం వంటి పలు గ్రామాలకు చెందిన దాదాపు రెండు వేల కుటుంబాలు ఇప్పటికీ రావికుంట, కివ్వాక, మర్రిపాడు, పుల్లప్పగూడెం, వెంకటాపురంలో నిర్మించిన నిర్వాసిత కాలనీల్లోనే ఉన్నారు. పలుచోట్ల పాఠశాలలు తెరిచినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ అంతా పునరావాస కాలనీల్లో ఉండటంతో విద్యార్థులు స్కూళ్లకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. కుక్కునూరు మండల కేంద్రంలోని హైస్కూల్లో 245 మంది విద్యార్థులు చదువుతున్నారు. వరదకు స్కూల్లోని ఫర్నీచర్ మొత్తం దెబ్బతినడంతో ఇప్పటికీ హైస్కూల్ తెరవలేదు. రెండు, మూడు నెలలు విద్యార్థులు చదువుకు దూరమైతే ఈ విద్యా సంవత్సరంపై తీవ్ర ప్రభావం పడనుంది. దీంతో తమ పిల్లల చదువుల పరిస్థితి ఏమిటన్న బెంగ తల్లిదండ్రులను వేధిస్తోంది.వరదలకు కట్టుబట్టలతో అంతా పునరావాస కాలనీలకు చేరారు. గ్రామాలను వరద ముంచెత్తడం తో విద్యార్థుల పుస్తకాలు, సర్టిఫికెట్లు తడిసి ఎందుకు పనికిరాకుండా పోయాయి. పాఠశాలల్లో రికార్డులు సైతం ఇదే పరిస్థితి నెలకొంది. ఇంటిదగ్గర చదువు కునేందుకు సైతం పుస్తకాలు లేకుండా పోయాయి. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వెంటనే విద్యార్థుల చదువులు కొనసాగేలా ప్రభు త్వం చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు.ఆకలితో అలమటిస్తున్న మూగజీవాలు దాణా లేక ఆకలితో అలమటిస్తున్నాయి. లంకగ్రామాల్లో పశువుల పరిస్థితి దయనీయంగా మారింది. వరదలకు గడ్డిమేట్లు కొట్టుకుపోవడం, పచ్చగడ్డి కుళ్లిపోవడంతో పాడి పశువుల కడుపు నింపలేక రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ప్రభుత్వం అరకొరగా దాణా పంపిణీ చేసి చేతులు దులుపుకుంది. దీంతో పాల దిగుబడి దాదాపు ఆగిపోయింది పశ్చిమగోదావరి జిల్లాలో ఆచంట, నరసాపురం, యలమంచిలి మండలాల్లోని లంక గ్రామాల ప్రజలు ముఖ్యంగా పాడి పశువులపై ఆధారపడి జీవనం సాగిస్తుంటారు. ఈ మూడు మండలాల్లో సుమారు 8,791 పశువులు ఉన్నాయి. వీటిపై ఆధారపడి 3,047 మంది పాడి రైతులు జీవనం సాగిస్తున్నారు. వరద తాకిడికి పాడి రైతులు భద్రపరుచుకున్న ఎండుగడ్డి కొట్టుకుపోయింది. పచ్చగడ్డి మడులు నీట మునిగాయి. రోజుల తరబడి నీటిలో ఉండిపోవడంతో పచ్చగడ్డి కుళ్లిపోయింది. ప్రభుత్వం పంపిణీ చేసిన సంపూర్ణ సమీకృత దాణా అరకొరగానే అందింది. ఈ దాణా తినేందుకు పశువులు విముఖత చూపుతున్నాయని రైతులు చెబుతున్నారు. పాడి పశువులకు దాణా లేకపోవడంతో పాల దిగుబడి గణనీయంగా పడిపోయింది. 'గతంలో ఐదారు లీటర్ల పాలిచ్చే గేదెలు వారం రోజుల క్రితం వరకూ ఒకటి, రెండు లీటర్లకు మించి పాలు ఇవ్వలేదని, ప్రస్తుతం చుక్క పాలుకూడా ఇవ్వడం లేదని' ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పశువుల పాకలు నేలమట్టమవ్వడంతో ఎత్తయిన ప్రదేశాల్లో, ఏటిగట్లపై, రోడ్ల వెంబడి పశువులను ఉంచి రక్షించుకుటుంన్నారు.ఒక పశువుకు రోజుకు ఐదు కిలోల చొప్పున ఐదు రోజులకు 25 కిలోల దాణాను పంపిణీ చేశారు. ఇప్పటివరకు 8098 పాడి పశువులకు 300 టన్నుల దాణాను ప్రభుత్వం అందించింది. వరదలు వచ్చి 20 రోజులు గడుస్తున్నాయి. ఐదు రోజులకు సరిపడా దాణానే ప్రభుత్వం అందించింది. లంక గ్రామాల్లో అటు ఎండుగడ్డి, ఇటు పచ్చగడ్డి లేకపోవడం, ప్రభుత్వం అందించిన దాణా సరిపోక మూగజీవాలు పస్తులుండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు సొంతంగా 330 కాపుల ఎండుగడ్డిని రైతులకు అందించారు.

## రెండు లారీలు ఢీ?డ్రైవర్ మృతి

తిరువూరు పట్టణంలోని బైపాస్ రోడ్డు గ్యాస్ కంపెనీ సమీపంలో జాతీయ రహదారిపై ఎదురు ఎదురుగా రెండు లారీలు ఢీకొన్నాయి. చర్ల నుండి విజయవాడ వెళుతున్న ఇండియన్ గ్యాస్ సిలిండర్ల లారీ, తమిళనాడు రాష్ట్రం నుండి తెలంగాణ వైపు వెళుతున్న కూరగాయల లారీ ఢీకొన్నాయి. ప్రమాదంలో రెండు లారీల క్యాబిన్లలో ఇద్దరు డ్రైవర్లు ఇరుక్కుపోయారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి డ్రైవర్లను బయటకు తీసారు. ప్రయాదం కారణంగా జాతీయ రహదారిపై ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. బండారి కొండ అనే లారీ డ్రైవర్ మృతి చెందగా, మరో లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. అతడిని 108 అంబులెన్సులో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రైవేటు బస్సుబోల్తా..ప్రయాణికులకు గాయాలు

తిరుపతి తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం, కృష్ణాపురం జాతీయ రహదారిపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. హైదరాబాదు నుండి చెన్నై వెళ్తున్న షామ్మ సర్దార్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దొరవారిసత్రం, కృష్ణాపురం జాతీయ రహదారిపై అదుపుతప్పి డివైడర్ను ఢీకొని బోల్తా పడినట్లు సమాచారం. షమ్మ సర్దార్ ప్రైవేట్ ట్రావెల్స్ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో బస్సు బోల్తాపడింది. బస్సులో 26 మంది ప్రయాణిస్తుండగా వారిలో 6 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని సమీపంలోని నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## న్యాయవాదులకు రక్షణ చట్టం చేయాలి

**-న్యాయవాది మల్లారెడ్డి హత్యను నిరసిస్తూ**

**విధులు బహిష్కరించిన న్యాయవాదులు**

మంథని రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదులకు రక్షణ చట్టం చేయాలని మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరిబాబు , ప్రధాన కార్యదర్శి చందుపట్ల రమణ కుమార్ రెడ్డి లు డిమాండ్ చేశారు. వరంగల్ బార్ అసోసియేషన్ సభ్యుడు, న్యాయవాది మల్లారెడ్డి హత్యను నిరసిస్తూ మంథని కోర్ట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి, నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరిబాబు , ప్రధాన కార్యదర్శి చందుపట్ల రమణ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత న్యాయవాదులపై హత్యలు పెరిగాయని , సంవత్సరం క్రితం గట్టు వామన్ రావు దంపతుల హత్య మరవక ముందే, ములుగు జిల్లాలో న్యాయవాదిని హత్య చేయడం హేమమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రఘోత్తమ రెడ్డి, ట్రెజరర్ బొట్ల ఆంజనేయులు, కార్యదర్శి విజయ్, సీనియర్ న్యాయవాదులు , భాస్కర్ రెడ్డి, లోకె రాధా కిషన్, వెంకట్రాంరెడ్డి, న్యాయవాదులు సుభాష్, వసుంధర్, సదన్ , కార్యవర్గ సభ్యులు ఆర్ల నాగరాజు లు పాల్గొన్నారు.

# లోన్ యాప్ ల ఆగడాలు

విజయవాడ, ఆగస్టు 2,సగటు మనిషి బలహీనతలే పెట్టుబడిగా వడ్డీవ్యాపార సంస్థలు రుణయాప్‌ల పేరుతో చేస్తున్న ఆగడాలకూ అడ్డూఅదుపు లేకుండా పోతోంది. ముక్కూమొఖం తెలియకపోయినా స్మార్ట్‌ఫోన్ ద్వారా తక్కువ వడ్డీలకే రుణాలంటూ జలగల్లా పీడించుకు తింటున్నారు. రాష్ట్రంలో ఒక మంత్రి, మాజీమంత్రి ఈ కంపెనీల బారినపడ్డారంటే, ఒక సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో పోలీసు లెక్కల ప్రకారం రుణయాప్‌లు వినియోగిస్తున్న యజమానులు పెట్టే మానసిక ఒత్తిడి, వేధింపులు తట్టుకోలేక ఒక విద్యార్థినితోపాటు నలుగురు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. రుణాలు తీసుకున్న వారు కట్టకపోతే పూర్తి అనైతిక పద్ధతులను వినియోగిస్తున్నారు. సెల్‌ఫోన్లో కుటుంబ సభ్యులను అవమానించడం, ఫోటోలను మార్ఫింగ్ చేసి పోర్న్‌సైట్లలో పెట్టడం వంటి చర్యలకు దిగుతున్నారు. ముందుగానే తీసుకున్న నంబర్లకు వాట్సాప్ ద్వారా కుటుంబ సభ్యులను హింసించే విధంగా మెసేజ్‌లు పెడుతుండటంతో మానసికంగా కుంగిపోతున్నారు. యువకులైతే అతను బాలికలను రేప్ చేశాడని, మహిళల యితే ఆమె వ్యభిచారిణి అని, యువతులైతే కాల్‌గర్ల్‌అని, వివాహితుడైతే అతని భార్యతో వ్యభిచారం చేయిస్తున్నాడని ఇలా అడ్డగోలుగా మెసేజ్‌లు పంపుతున్నారు. ఇటువంటి వాటి దెబ్బకు పోలీసు శాఖలో పనిచేసే కానిస్టేబుళ్లు కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో కాల్‌మనీ ఘటనలు మరువకముందే రుణయాప్‌ల వ్యవహారం ప్రాణాలను హరిస్తోంది. 'మీ మొబైల్ ఫోన్‌లో ఒకే క్లిక్‌తో యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి ఎలాంటి హామీ లేకుండానే రుణం తీసుకోండి' అనే ఆకర్శనీయమైన ప్రకటనలు అంతే తేలికగా ప్రాణాలు తీస్తున్నాయి. రుణాలు తీసుకునే వారిని నేరుగా అడగకుండా వారి బంధువులు, స్నేహితులకు ఫోన్లు చేసి వేధించే కొత్త పద్ధతిని రుణయాప్‌ల యజామనులు వినియోగిస్తున్నారు. రుణం కోసం ఎలాంటి డాక్యుమెంట్లు అవసరం లేదని మీ బంధువులు, స్నేహితులకు సంబంధించి 20 ఫోన్‌నెంబర్లు ఇస్తే చాలనే కండీషన్‌తో తతంగం మొదలవుతోంది. 20 ఫోన్ నంబర్‌లే కదా అని తనకు తెలిసిన వారి ఫోన్ నెంబర్లను ఇవ్వగానే ఆ ఫోన్ నెంబర్ల వారితో వున్న బంధాన్ని తెలుసుకొని అడిగనంత లోన్ ఇస్తారు. ఈ రుణయాప్‌తో లోన్‌తీసుకున్న వారు తిరిగి నెలవారీ వంతులు చెల్లించాల్సి వచ్చే సరికి నిజస్వరూపం చూసి భయాందోళన చెందుతున్నారు. రుణమెప్పుడు చెల్లిస్తారు... డబ్బు తీసుకున్నాక చెల్లించేది లేదా... లోను కడతారా...మీ బంధువులు, స్నేహితుల ఫోన్లకు సందేశాలు పంపమంటారా... అని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఫోన్ తీసే వరకూ కాల్స్ దాడి చేస్తారు. అత్యాధునిక సాంకేతికత, ఆటోమేటిక్ కాల్ డేటా ఏర్పాటు లాంటి ప్రక్రియతో ఒకే నంబరుకు ఎక్కువ సార్లు కాల్స్ పంపేలా చర్యలు తీసుకుంటారు. స్నేహితులు, బంధువుల ఫోన్‌లకు సందేశాలు చివరకు ఫొటోల మార్ఫింగ్‌తో బూతు బొమ్మలను పంపుతున్నారు. కర్నూలు నగరంలో మూడో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో ఓ యువకుడి ఫోటోలను మార్ఫింగ్ చేసి అందరికీ పంపించారు. రుణ గ్రహీత ఇచ్చిన 20 నెంబర్లకే కాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆయన ఫోన్లో నెంబర్‌లన్నీ సేకరించి వారికీ మెసేజులు పంపుతున్నారు. ఇందుకోసం ఏజెన్సీలు, వ్యక్తుల సాయం తీసుకుంటున్నారు. లోన్ రికవరీలో రెండు నుండి 2.5 శాతం దాకా కమిషన్ రూపేణా ఇస్తుండటంతో రుణయాప్‌లలో పనిచేసేందుకు ఎక్కువమంది ముందుకు వస్తున్నట్లు తెలిసింది. మొదట సాధారణ వడ్డీగానే చెప్పినా సకాలంలో కట్టలేని వారినుండి ఐదు శాతం నుండి 10 శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు. ఆన్‌లైన్ రుణయాప్‌ను నిషేదించడంతో పాటు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని టిడిపి కొండేపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డికి లేఖ రాశారు. ఆన్‌లైన్ రుణయాప్‌లు ప్రజలకు ఉరి తాళ్లుగా మారాయని, రుణాల పేరిట అమాయకుల మాన,ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్‌బిఐ అనుమతి లేకుండా రుణయాప్‌లు కొనసాగుతున్నాయన్నారు. క్షణాల్లో రుణాల పేరుతో ఆన్‌లైన్ రుణయాప్‌ల ఊబిలోకి దింపి తీసుకున్న రుణానికి పదింతలు ఎక్కువగా కట్టించుకుంటూ సామాన్యులను గుల్ల చేస్తున్నారని వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లోన్ యాప్ ఆగడాలపై లోతుగా విచారణ చేస్తున్నాం. డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. బాధితులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆధార్, ఫింగర్ ప్రింట్స్ ఇవ్వకూదని అన్నారు. లోప యాప్‌డేటాలనుసేకరిస్తున్నామని వివరించారు. లోన్ వసూళ్లలో బయట వ్యక్తుల ప్రమేయం ఉంటే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని డిజిపి హెచ్చరించారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సాగి మహిపాల్ రావు జన్మదిన వేడుకలు

చొప్పదండి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు సాగి మైపాల్ రావు జన్మదిన వేడుకలను చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాగి మహిపాల్ రావు తోటి కేక్ కట్ చేయించి ఎమ్మెల్యే చేతుల మీదుగా స్వీట్లు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే సుంకర శంకర్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సాగి మహిపాల్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పల్లి గ్రామంలో పలువురు యువకులు మహిపాల్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కురిక్యాల గ్రామ సర్పంచ్ నవీన్ రావు, గంగాధర సర్పంచ్ గంగాధర్, కాచిరెడ్డిపల్లి సర్పంచ్ జోగు సాగర్, వివిధ గ్రామాల సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు వేముల అంజి, యువకులు హరీష్, నరేష్, ప్రవీణ్, దూలం రాజు పలువురు బూరుగుపల్లి గ్రామానికి చెందిన యువకులు పాల్గొన్నా

## ఆరోగ్య కేంద్రాలపై విజిలెన్స్ దాడులు

తిరుపతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీజి శంఖ బ్రత భాగ్చి ఉత్తర్వుల మేరకు తిరుపతి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు చేపట్టారు. అధికారి ఈశ్వర రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి చిత్తూరు జిల్లాలలో నాలుగు బృందాలుగా ఏర్పడి 2 ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలు 2 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్లు తనిఖీ చేసారు. చిత్తూరు తిరుపతి జిల్లాలో రేణిగుంట పూతల పట్టులోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలను పూత్తూరు నగరిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్లు తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు ఇంకా కొనసాగుతాయని అంతేగాక ఆసుపత్రులలో సిబ్బంది పనితీరును, వసతులు, సౌకర్యాలు, నిర్వాహణ లోపాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరుగుతుందని శ్రీ కె.ఈశ్వర రెడ్డిగారు తెలిపారు.

## గుంజపడుగు ను కాశీ పట్నం మండలంగా ప్రకటించాలి

**-4వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు**

మంథని పెద్దపల్లి జిల్లా మంథని మండలం లోని గుంజపడుగు గ్రామాన్ని కాశిపట్నం మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జేఏసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. గుంజపడు బస్ స్టాండ్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు పలు గ్రామాల ప్రజలు మద్దతు తెలియ చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఈరోజు తో 4వ రోజు రిలే నిరాహార దిక్ష చేపట్టడం జరిగిందని, గుంజపడుగు ను మండలం చేస్తే చుట్టూ పక్కల గ్రామాల వారికి అనువుగా ఉంటుందని, పరిపాలన మరింత సులభంగా ఉంటుందని, ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అన్నారు. మంగళవారం రిలే నిరాహార దీక్షలో వార్డ్ సభ్యుడు దండవేనా బాణేష్, తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు దొడ్డిపట్ల శ్రీనివాస్, బండి మల్లేష్, కాసిపేట అనిల్, మాటేటి సమ్మయ్య, విరావేన కిష్టయ్య, అరెల్లి కృష్ణ, సాదుల వెంకటి దీక్ష చేపట్టాగా వీరికి మద్దతుగా సర్పంచ్ కుంట రాజు, మాజీ వైస్ ఎంపీపీ ఊదరి శంకర్, ఎంపీటీసీ ఊదరి లక్ష్మి లచ్చయ్య,మాజీ సర్పంచ్ ఊదరి ఓదెలు, మాజీ సర్పంచ్ కండె రమేష్,మజీ వార్డ్ మెంబెర్ ఊదరి శంకర్, వార్డ్ మెంబెర్ కాయితి శ్యామ్, జేఏసీ నాయకులు రేగళ్ల రామ్మన్న, ఆకుల సుగుణకర్,పోగుల బాపు, బుర్ర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాలు నాశనం అవుతున్నాయి

విశాఖపట్నం పర్యాటక ప్రాంతాలు అభివృద్ధి పేరుతో ప్రస్తుతం ఉన్న పర్యాటక ప్రాంతాలను సీఎం జగన్ నాశనం చేస్తున్నారని విశాఖ జనసేన నాయకులు కోన తాతారావు ఆరోపించారు.అందాల మణిహారం ఋషికొండను రీడెవలప్మెంట్ పేరుతో నాశనం చేశారని,ఋషికొండలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని,విజయసాయిరెడ్డి చెందిన బినామీ కంపెనీ తో ఋషికొండలో నిర్మాణం జరుగుతోందని చెప్పారు.విశాఖ లో ప్రముఖ ప్రముఖ పర్యాటక ప్రాంతం ఋషికొండ ను నాశనం చేస్తున్న తీరుపై జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ హైకోర్టు లో పిల్ వేశారని గుర్తు చేశారు.మూర్తి యాదవ్ చేస్తున్న పోరాటానికి జనసేన పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు.పర్యాటక శాఖ ప్రైవేట్ శాఖ గా మారిపోయిందని,ఋషికొండ ప్రాంతాన్ని ప్రైవేట్ ఆస్తి గా మార్చుకొని ఇష్టం వచ్చినట్లు నిర్మాణాలు చేపడుతున్నారని ధ్వజమెత్తారు.ఋషికొండ లో 9.88 ఎకరాలకు అనుమతులు తీసుకుని 80 ఎకరాలలో ఫెన్సింగ్ వేశారని,వైజాగ్ ని పూర్తిగా ప్రైవేటు పరం చేస్తున్నారని అన్నారు.ఈ విషయాన్ని అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు.

# వానలే..వానలు



హైదరాబాద్, ఆగస్టు 2, (న్యూస్ పల్స్)భాగ్య నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి నగరాన్ని మేఘాలు కమ్ముకున్నాయి. నగరం పూర్తిగా కారుమబ్బులతో పూర్తిగా చీకటిమయంగా మారింది. ఉదయం 8 గంటల నుంచి అక్కడక్కడ చిరజల్లులు కురుస్తున్నాయి. నేడు నగరంలో భారీ వర్షాలు పడే అవకాశం వుందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు అలర్ట్ అయ్యారు. నగర ప్రజలకు పలు సూచనలు జారీ చేసారు. ప్రజలు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు భారీగా వర్షం పడే అవకాశం వుందని, ఈ సమయంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనదారులు గంట ఆలస్యంగా తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని పేర్కొన్నారు.వర్షం తగ్గిన గంట తర్వాత వాహనదారులు బయటికి రావాలని ప్రకటించారు. వరద నీరు భారీగా రోడ్లపై చేరితే ట్రాఫిక్కు అంతరాయం కలిగే అవకాశం వుందని, కొన్ని ముఖ్యమైన రోడ్లలో వాహనదారులు ఇతర మార్గాలను వెళ్లాల్సిన అవసరం వుందని జాయింట్ సీపీ సూచించారు. అయితే.. ఉత్తర, దక్షిణ భారత ప్రాంతాల మధ్య 900 మీటర్ల ఎత్తున గాలులతో ఉపరితలద్రోణి ఏర్పడింది. ఇది ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ మీదుగా శ్రీలంక సమీపంలో కోమరీన్ ప్రాంతం వరకూ విస్తరించింది. కాగా..మరోవైపు తమిళనాడుపై 1500 మీటర్ల ఎత్తున గాలులతో ఉపరితల ఆవర్తనం ఏర్పడి.. రుతుపవనాల కదలికలు సాధారణంగా ఉన్నాయి. వీటి ప్రభావం వల్ల నేడు ఒక మోస్తరుగా, బుధవారం భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది.నిన్న నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. సోమవారం ఉదయం నుంచి వాతావరణంలో మార్పులు కనిపించింది. ఉదయం కాస్త ఎండ నగరాన్ని తాకిన ఉదయం 10.45 గంటల నుంచి వర్షం ముంచెత్తింది. దీంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఖైరతాబాద్, లక్డీకపూల్, ఎస్‌ఆర్ నగర్, కూకట్‌పల్లిలో కుండపోత వర్షం కురుస్తోంది. గండిపేట, బండ్లగూడ, రాజేంద్రనగర్, గచ్చిబౌలి,షేక్‌పేట, మణికొండ, బషీరాబాద్, చిక్కడపల్లి, రాంనగర్, కవాడిగూడ, దోమల్‌గూడ, భోలక్‌పూర్, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, జవహర్ నగర్, గాంధీనగర్, షేక్‌పేట, రాయదుర్గం, రాజేంద్రనగర్, కిస్మత్‌పురా, సికింద్రాబాద్, బేగంపేట, దిల్‌సుఖ్‌నగర్, చాదర్‌ఘాట్ ఎల్బీనగర్, వనస్థలిపురంతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.

స్టేట్‌వైడ్‌గా 66.4 సెంటీమీటర్ల రెయిన్‌ఫాల్

సమ్మర్‌లోనే కాదు వర్షాకాలం సీజన్‌లోనూ రికార్డులు బద్దలవుతున్నాయి. కుండపోత వర్షాలతో తన రికార్డులను తనే బ్రేక్ చేస్తున్నాడు వరుణుడు. కురవాల్సిన వాన కంటే వందా రెండొందల శాతం అధికంగా కురుస్తూ కొత్త రికార్డులు సృష్టిస్తున్నాడు. జూన్, జులై నెలల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు వర్షపాతం నమోదైంది. లాస్ట్ 30 డేస్ వర్షపాతం చూసుకున్నా రికార్డులు బ్రేక్ అయ్యాయి. జులై నెలలో ఇంతటి వర్షపాతాన్ని గతంలో చూడలేదంటున్నారు వాతావరణశాఖ అధికారులు. జూన్ ఒకటి నుంచి ఇప్పటివరకు స్టేట్‌వైడ్‌గా 66.4 సెంటీమీటర్ల రెయిన్‌ఫాల్ రికార్డైంది. ఇది సాధారణ వర్షపాతం కంటే 107శాతం అధికమని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లోనూ కొత్త రికార్డులు నమోదయ్యాయి. దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ సాధారణం కంటే 100శాతం అధికంగా వర్షం దంచికొట్టింది. ఒక్క వారం రోజుల్లోనే సరికొత్త రికార్డు నమోదైంది. జులై 21 నుంచి 27వరకు హైదరాబాద్‌లో 137శాతం అదనపు వర్షం కురిసిందని అధికారులు తెలిపారు. అధికంగా మేడ్చల్ జిల్లాలో 253శాతం, రంగారెడ్డి జిల్లాలో 191శాతం అదనపు వర్షం కురవడంతో కొత్త రికార్డులు క్రియేట్ అయ్యాయి. ఓవరాల్‌గా ఉఊఓఅ పరిధిలో ఇప్పటివరకు 49.3 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఇది సాధారణం కంటే 70.9శాతం అదనం అని వాతావరణశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

## ఆకర్షిస్తున్న వృక్ష వినాయకుడు

సింహచలం విశాఖలో సింహాచలం పాత గోశాల వద్ద ప్రకృతి సిద్ధంగా తయారైన వినాయకుడు మహిళలను ఆకర్షిస్తున్నాడు. ఆ ప్రకృతి వినాయకుడికి అక్కడి మహిళలు పూజలు చేస్తున్నారు. సింహాచలం పాత గోశాల వద్ద చెట్టుపైకి తీగలతో మొక్క వ్యాపించింది. ఈ తీగ మొక్క వినాయకుడి ఆకారంలో కనిపిస్తోంది. దీంతో స్థానిక మహిళలు దానిని విఘ్నేశ్వరుడి మహిమగా భావించి పూజలు చేస్తున్నారు.వినాయకుడి ఆకారంలో ఉన్న చెట్టు దూరంగా ఉన్నప్పటికీ ... మహిళలు పూజలు చేస్తున్నారు.ఈ ప్రకృతి వినాయకుడిని తామొక సందేశంగా భావిస్తున్నారు స్థానిక మహిళలు.రాబోయే వినాయక చవితికి ప్రతి ఒక్కరూ ప్లాసర్ ఆఫ్ పారిస్ ప్రతిమలు కాకుండా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని కోరుతున్నారు.ఇదే సందేశాన్ని ప్రకృతి సిద్ధంగా చెట్టుపై వెలసిన వినాయకుడు తమకు ఇస్తున్నాడని భావిస్తున్నట్టు చెప్పారు. ఈ విషయం స్థానికులకు తెలియడంతో వినాయకుడిని చూసేందుకు భారీగా అక్కడికి తరలివస్తున్నారు

## రేషన్ కార్డులను తగ్గిస్తున్న ప్రభుత్వం

విశాఖపట్నం రాష్ట్రంలో 89 లక్షల కార్డ్ లకు ఉచిత రేషన్ ఇస్తున్నామని ఎమ్మెల్సీ మాధవ్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్ ఎఫ్ ఎస్ ఏ కార్డులను తగ్గిస్తోందని,తెల్ల రేషన్ కార్డులను ఎన్ ఎఫ్ ఎస్ ఐ కార్డులుగా,ఎన్ ఎఫ్ ఎస్ ఐ కార్డ్ లను తెల్ల రేషన్ గా మార్చారని అన్నారు.వైసీపీ వారికి మాత్రమే ఉచిత బియ్యం అందుతున్నాయని,2023 మార్చి నాటికి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పదవి కాలం పూర్తి అవుతుందని,విశాఖ శ్రీకాకుళం విజయనగరం మరియు కొత్త జిల్లాలకు సంయుక్తంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ త్వరలో నోటిఫికేషన్ వస్తుందని చెప్పారు.అయితే బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని తెలిపారు.వైసిపి ప్రభుత్వం చేస్తున్న అతి పెద్ద అరాచకం ఈ ఋషికొండ నిర్మాణాలని,ఋషికొండ లో ఏడు నక్షత్రాల స్థాయిలో 7 వేల చదరపు అడుగుల స్థలంలో ప్రెసిడెన్షియల్ సూట్ నిర్మాణం అవుతోందని,రాష్ట్ర ప్రభుత్వం ఏ ప్రాజెక్ట్ కు నిధులకు లేవు అంటారు

## పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

**తృటిలో తప్పిన ప్రమాదం**

**అప్రమత్తమైన యువకులు**

కౌతాళం కౌతాళం మండల పరిధిలో ఉదయం నాలుగు గంటలకు కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలో ఉన్న వాగులు వంకలు భారీగా పొంగిపొర్లాయి . చాల రోజుల కు భారీ వర్షాలు కురవడంతో ప్రజలు రైతులు చాలా ఆనందం వ్యక్తం చేశారు. మండల పరిధిలో రౌడుర్ సమీపంలో బ్రిడ్జిపై భారీగా నీరు పొంగిపొర్లుతున్నాయి. గ్రామ ప్రజలకు రాకపోకలకు చాలా ఇబ్బంది నానా అవస్థలు పడ్డారు. బ్రిడ్జి దగ్గర ప్రమాద హెచ్చరిక జారీకలు ఏవి లేవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.తృటిలో తప్పిన ప్రమాదం ద్విచక్ర వాహనం కొట్టుకో పోతుండగా గ్రామ ప్రజలు అప్రమత్తమై మనిషిని వారించి ఇవతలి గట్టుకు చేర్చారు. అందులో శ్రావణ మాసం సందర్భంగా గ్రామ ప్రజలు ఇవతలి గట్టుపై రాలేక నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారులు ప్రమాద హెచ్చరికలు జారీ చేసింటే బాగుండునని ప్రజలు వాపోయారు. కూలి వెళ్లే రైతులు పొలానికి వెళ్లలేక ఇంటి బాట పట్టారు.

# ఆహార భద్రతా చట్టాన్ని వైసిపి ప్రభుత్వం తుంగలో తొక్కింది..



## మాజీ ఎమ్మెల్యే భూమా

నంద్యాల :: గోస్పాడు తాసిల్దార్ కు వినతిపత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డికేంద్ర ప్రభుత్వం పేదోడి కోసం చేపట్టిన ఆహార భద్రతా పథకాన్ని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం తుంగలో తొక్కిందని నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ఆరోపించారు.. పేదలకు ఆహార భద్రతా చట్టం ప్రకారం అన్నిరకాల రేషన్ పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తూ గోస్పాడు తహసీల్దార్ కు ఆయన వినతిపత్రం అందించారు..వినతిపత్రం లోని అంశాలపై ఆయన మీడియాతో మాట్లాడుతూ దశాబ్దాలుగా అమలవుతున్న ఆహార భద్రత కార్యక్రమాలకు గత కొద్ది రోజులుగా రాష్ట్ర ప్రభుత్వంతిలోదకాలు ఇచిందని. నిత్యావసర వస్తువల ధరలపై నియంత్రణ కొరవడడమే కాక రేషన్ షాపుల్లో ఇచ్చే సరుకుల్లో నాణ్యతా అంతంత మాత్రంగానే ఉంటోందన్నారు కందిపప్పు, పంచధార ధరల్ని అమాంతం పెంచి కార్డు దారులకు అధనపు భారం మోపారన్నారు. మండల వ్యాప్తంగా వందలాది రేషన్ కార్డులు రద్దు చేయడంతో పాటుగా కరోనా సమయంలో ప్రకటించిన పి ఎం జి కే ఏ వై పథకం కింద అందించాల్సిన ఉచిత బియ్యం పథకాన్ని గత నాలుగు నెలలుగా నిలిపివేసి ఇప్పుడు అమలు చేస్తున్నప్పటికీ కొందరికి మాత్రమే ఇస్తున్నారన్నారు ఈ నిర్ణయం ఆహార భద్రత చట్టాన్ని ఉల్లంఘించడమే. అవుతుందని భూమా స్పష్టం చేశారు. 2019కి ముందు తెలుగుదేశం ప్రభుత్వ హయంలో రేషన్ షాపుల్లో రూ. 1కి – కిలో బియ్యం, రూ. 40కి కిలో చొప్పున – రెండు కిలోల కందిపప్పు, రూ. 10కి – అరకిలో పంచదార, రు. 16. 50కి– కిలో గోధుమపిండి, రూ. 12 కి – అయోడైజ్డ్ సాల్ట్ సహా కిలో రూ. 1 చొప్పున జొన్నలు, రాగులు వంటి చిరుధాన్యాలు, వంటి సుమారు 8 రకాల వస్తువులు అందించమని ఇదే సమయంలో.. సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ పండుగలకు రూ. 500 కోట్ల వ్యయంతో పండుగ కానుకలను కార్డుదారులకు ఉచితంగా అందించడం జరిగిందన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక.. రేషన్ వ్యవస్థ మొత్తాన్ని నాశనం చేసారని కార్డు దారులకు బియ్యం, పంచదార, కందిపప్పు మాత్రమే అందిస్తున్నారన్నారుఅన్ని సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులే ప్రామాణికం చేసిన జగన్ ప్రభుత్వం రకరకాల కారణాలు చూపించి రాష్ట్రంలో సుమారు 18.72 లక్షల రేషన్ కార్డులని తొలగించారని కేంద్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారులకు పి ఎం జె కె వై పథకం కింద ఉచితంగా రేషన్ పథకాన్ని ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు పొడిగించగా. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఉచిత బియ్యం పథకాన్ని ఆయా రాష్ట్రాల్లో అమలు చేస్తూ ఆహార పద్ధతులకు పెద్దపీట వేస్తే ఏపీ లో మాత్రం 4 నెలలుగా ఈ పథకాన్ని నిలిపివేయడం హేయమన్నారు. ఇది చట్టరీత్య కూడా నేరమని తెల్ల రేషన్ కార్డులోని సభ్యులకు ఒక్కొక్కరికి నెలకు 5 కిలోల చొప్పున 4 నెలలకు 20 కిలోల బియ్యం మరియు ఆగస్టు 5 కిలోల బియ్యం మొత్తం 25 కిలోల బియ్యం పంపిణీ చేయాల్సి ఉన్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని భూమా ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా గత 4 నెలల్లో ఒక్కో సభ్యుడు 700 రూపాయలు (20 కిలోలు లీ రూ. 35) నష్టపోయారని తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ సాధారణంగా ఇచ్చే బియ్యంతో పాటు, ఉచిత బియ్యాన్ని కూడా అందించాలని ఈ సందర్భంగా భూమా డిమాండ్ చేశారు. ఇంటి ముందుకే రేషన్ బియ్యం పేరుతో ప్రారంభించిన ఎం డి యు వాహనాల ఆపరేటర్లు, వీధి చివర్లో/ఏదైనా సెంటర్లో వాహనం ఆపి బియ్యం పంపిణీ చేస్తున్నారని ఈ పద్ధతిని సమీక్షించి ఇళ్ల వద్దకు తెచ్చి ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని అమలు చేయాలని రేషన్ వ్యవస్థ ద్వారా ఇవ్వాల్సి అన్ని రకాల సరుకుల్ని కూడా రేషన్ వ్యవస్థలో కొనసాగించాలని భూమా తహసీల్దార్ కి ఇచ్చిన వినతిపత్రం లో ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. కార్యక్రమంలో గోస్పాడు మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడీ, గోస్పాడు మండల నేతలు పాల్గొన్నారు.

# సిగటోక ఆకుపచ్చ తెగులు నివారణపై అరటి రైతుల్లో అవగాహన

## జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య.



నంద్యాల, ::పంటలలోనీ అరటి తోటలో సిగటోక ఆకుపచ్చ తెగులు నివారణపై సదస్సుల ద్వారా అరటి రైతుల్లో అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో అరటి తోటలో సిగటోక ఆకుపచ్చ తెగులు నివారణపై అవగాహన సదస్సు వాహనాన్ని జెండా ఊపి జాయింట్ కలెక్టర్ మౌర్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య మాట్లాడుతూ జిల్లాలో 3500 ఎకరాల్లో రైతులు అరటి పంట సాగు చేస్తున్నారని... ఇటీవల కాలంలో కురిసిన వర్షపాతం వల్ల అరటి పంట సిగటోక ఆకుపచ్చ తెగులుకు గురవుతున్నాయన్నారు. వీటిని నియంత్రించేందుకు అరటి తోటలు ఉన్న గ్రామాల్లో వారం రోజులపాటు రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. అధిక వర్షపాతం, అధిక సాపేక్ష ఆర్ద్రత, తక్కువ ఉష్ణోగ్రత ద్వారా సిగటోక ఆకుపచ్చ తెగులు ప్రభావితం అవుతుందని వీటి నియంత్రించేందుకు రైతు భరోసా కేంద్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు.

# ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం సరైంది కాదు..



## వ్యక్తి వ్యక్తిగత డేటాను బహిర్గతం చేయడమే..
## సీ పీ ఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్.

నంద్యాల ::ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం సరైంది కాదు. వ్యక్తి వ్యక్తిగత డేటాను బహిర్గతం చేయడమే. దాని అర్థం అని రమేష్ కుమార్ అన్నారు. ఓటర్ కార్డు కు ఆధార్ నెంబర్ ను అనుసంధానం చేయాలనే భారత ఎన్నికల సంఘం నిర్ణయాన్ని పలువురు వ్యతిరేకిస్తున్నారు. నూతన చట్టాలకు అనుగుణంగా తప్పులు లేని ఓటర్ల జాబితా రూప కల్పనకు ఓటర్ జాబితాలో నమోదైన ఓటర్ కార్డు తో ఆధార్ కార్డు అనుసంధానం ప్రక్రియ పైన వివిధ రాజకీయ పార్టీ లతో జిల్లా జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ పక్రియను జిల్లాలో ప్రారంభిస్తున్నట్లు తెలుపగా సమావేశానికి హాజరైన సీపీ ఎం, సీపీఐ పార్టీల ప్రతినిధులు వ్యతిరేకించారు. ఈ పక్రియ వలన లాభం లేదని ఓటర్ వ్యక్తిగత సమాచారం బహిర్గతం కావడం తప్ప మరొక్కటి కాదనే అభిప్రాయాన్ని టి. రమేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ విషయాలను మంగళవారం సీపీ ఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ మీడియా కు వెల్లడించారు. ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలనే ఆలోచన సరైంది కాదని అన్నారు. భారత ఎన్నికల సంఘం తీసుకొచ్చిన ఈ పక్రియను సీపీ ఎం, వామపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. ఓటర్ కార్డు కు ఆధార్ అనుసంధానం చేయడమంటే వ్యక్తి యొక్క వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేయడమేనన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో

ఏర్పాటు చేసిన సమావేశంలో కూడా సీపీ ఎం పార్టీ గా వ్యతిరేకించమని తెలిపారు. ఓటర్ కార్డు కు ఆధార్ నంబర్ అనుసంధానం పై సుప్రీం కోర్టు గతంలో బహిరంగంగా వ్యాఖ్యనించిన అంశాన్ని గుర్తు చేశారు. ఆధార్ అనేది వ్యక్తిగత గొప్యతలకు సంబంధించినదని, ఇచ్చికం పేరుతో ఓటర్ కార్డుకు ఆధార్ ను అనుసంధానం చేయడం విడ్డురమన్నారు. వ్యక్తిగత గొప్యతలకు సంబంధించిన కార్డును గ్యాస్, బ్యాంకు ఖాతాలకు, సర్టిఫికెట్లకు, రేషన్ కార్డు లకు అనేక రకాలుగా ఆధార్ అనుసంధానం చేయడం ద్వారా, నెట్ సెంటర్లు నుండి ఆధార్ నెంబర్ బహిర్గతం కావడం ద్వారా వ్యక్తిగత సమాచారం ఇతరులు తీసుకొంటున్నారన్నారు. కాబట్టి ఆధార్ అనుసంధానం ప్రక్రియ ను మానుకోవాలని సమావేశంలో జె సి కి సూచించినట్లు రమేష్ కుమార్ తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల దగ్గర పటిష్టంగా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలి

## - మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది




ఆదోని::డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాల దగ్గర పటిష్టంగా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలి అని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా లోని ఆస్పరి మండల కేంద్రంలో స్థానిక చౌరస్తా ముందు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మాల మహానాడు జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుల మహానంది ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాని ఉద్దేశించి రాష్ట్ర నాయకులు నరసన్న మునిస్వామి బాలాజీ వెంకటేష్ కమ్మరిచేడు వీరేష్ కుంకునూరు వెంకన్న తదితరులు మాట్లాడుతూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ స్కీములను కొనసాగించాలని గ్రామాల్లో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని అదేవిధంగా కర్నూలు జిల్లాలో జస్టిస్ పున్నయ్య కమిటీ అమలు చేసి కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో దళితుల సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పెద్దహ్యాటవీరభద్ర, ఆస్పరి మండల కన్వీనర్ భరత్, నాగరాజు లక్ష్మీనారాయణ, రామకృష్ణ, రామలింగ, అరవింద్ రాజు ,నాగరాజు రంగనాయకులు, హరి, తిమ్మప్ప ,దినేష్ ,హనుమన్న, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు

# గోపిచంద్ - రామ్.. ఓటీటీలో అయినా సక్సెస్ అవుతారా?






గోపిచంద్ హీరోగా మారుతీ దర్శకత్వంలో వచ్చిన పక్కా కమర్షియల్ సినిమా జూలై 1వ తేదీన గ్రాండ్ గా విడుదలైన విషయం తెలిసిందే. అయితే ఆ సినిమా విడుదలకు ముందు చేసినంత హడావుడి విడుదల అనంతరం మాత్రం థియేట్రికల్ బిజినెస్ లో చూపించలేకపోయింది. బాక్సాఫీస్ వద్ద దారుణంగా చతికిల పడింది. అసలు గోపిచంద్ మారుతి కాంబినేషన్ అనగానే ఓ వర్గం ఆడియెన్స్ లో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. కానీ వెండితెరపై సినిమా మాత్రం ఊహలకు భిన్నంగా ఉండడం అలాగే స్టోరీలో కొత్త కంటెంట్ లేకపోవడం రొటీన్ కమర్షియల్ ఫార్మాట్ లోనే సినిమా ఉండడంతో జనాలు పెద్దగా పట్టించుకోలేకపోయారు. దీంతో సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణమైన ఓపెనింగ్స్ అందుకుంది. ఇక ఫైనల్ గా సినిమాను ఓటీటీ లో విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సభ్యులు సిద్ధమయ్యారు. అసలైతే 50 రోజుల తరువాత ఓటీటీ లో విడుదల చేయాలని అనుకున్నారు. కానీ అంతకంటే ముందే ఈ సినిమా ఆహ లో అడుగుపెట్టడానికి సిద్ధంగా ఉంది. ఈ లీగల్ కోర్ట్ కామెడీ డ్రామాలో రాశి ఖన్నా కథానాయికగా నటించిన విషయం తెలిసిందే. పక్కా కమర్షియల్ తెలుగులో మాత్రమే ఆహ ప్లాట్ఫారమ్లో విడుదల అవుతుంది. ఆహాలో ఆగస్ట్ 5న సినిమా స్ట్రీమింగ్ ప్రారంభం కానుందని అధికారికంగా ఒక ప్రకటన ఇచ్చారు. ఇదిలా ఉంటే అదే రోజు నెట్ఫ్లిక్స్ లో కూడా పక్కా కమర్షియల్ సినిమా ఓటీటీ లో స్ట్రీమింగ్ కానుందట. సినిమా థియేటర్లలో చూడలేకపోయిన సినీ ప్రేమికులు ఈ శుక్రవారం నుండి ఆహా నెట్ఫ్లిక్స్లో చిత్రాన్ని చూడవచ్చు. ఇక ఈ సినిమాను యువి క్రియేషన్స్ మరియు ఉం2 పిక్చర్స్ సంయుక్తంగా నిర్మించిన విషయం తెలిసిందే. ఈ చిత్రంలో రావు రమేష్ సత్యరాజ్ అజయ్ ఘోష్ అలాగే ఇతరులు ముఖ్య పాత్రలు కనిపించారు. జేక్స్ బిజోయ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. మరి సినిమా ఓటీటీ లో ఎంతవరకు సక్సెస్ అవుతుందో చూడాలి. ఇక ఈ సినిమా డిజాస్టర్ కావడం వలన మారుతి గోపిచంద్ తదుపరి సినిమాలపై కొంత ప్రభావం పడినట్లు తెలుస్తోంది. అలాగే రామ్ పోతినేని నటించిన ది వారియర్ సినిమా కూడా ఓటీటీ లో విడుదలకు సిద్ధమైంది. ది వారియర్ సినిమా జూలై 14న థియేటర్లలో విడుదలై ప్రేక్షకుల నుండి మిశ్రమ స్పందనను అందుకుంది. లింగుసామి దర్శకత్వం వహించిన ఈ ద్విభాషా చిత్రం ఇప్పుడు ఆహ ప్లాట్ఫామ్పైకి రావడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ ఆహ ప్లాట్ఫారమ్ డిస్నీ ప్లస్ హాట్స్టార్ ఆగష్టు 11 నుండి స్ట్రీమింగ్ కానుంది. ఒకేసారి తెలుగు తమిళ్ లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు వివరణ ఇచ్చారు. ఇక ఈ యాక్షన్ డ్రామాలో కృతి శెట్టి అక్షర గౌడ్ నదియా అలాగే ఆది పినిశెట్టి కీలక పాత్రలు పోషించారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్ లో నిర్మించిన ది వారియర్ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. మరి ఈ సినిమా కూడా ఓటీటీ లో అయినా సక్సెస్ అవుతుందో లేదో చూడాలి.




# ఫ్యాన్స్ కోసం ప్రభాస్ త్రిపుల్ ధమాకా!

టాలీవుడ్ లో స్టార్ హీరోలు గత కొన్నేళ్లుగా ఏడాదికి ఒకటి రెండు సినిమాలు మాత్రమే చేస్తూ వస్తున్నారు. దీనిపై గత కొంత కాలంగా విమర్శలు వినిపిస్తూనే వున్నాయి. అయితే తాజాగా కరోనా తరువాత చాలా మంది హీరోల పంథా మారింది. ఒక్కో హీరో ప్రస్తుతం రెండు నుంచి మూడు సినిమాలు చేస్తూ బిజీ బిజీగా వున్నారు. నాని లాంటి వాళ్లు కూడా మూడు సినిమాలతో బిజీగా గడిపేస్తున్న విషయం తెలిసిందే. అయితే స్టార్ హీరోల్లో ప్రభాస్ మాత్రం ఒక్కో సినిమాకు మూడేళ్లు తీసుకుంటున్నారని కామెంట్ లు చేస్తున్నారు. విమర్శల్లోనూ నిజముందని తాజాగా ప్రభాస్ నటించిన సినిమాలు నిరూపించాయి. 'బాహుబలి' తరువాత ప్రభాస్ నటించిన సినిమాలు ప్రేక్షకుల ముందుకు రావడానికి ఐదేళ్లు పట్టింది. 'బాహుబలి' 2017లో విడుదలైతే రెండేళ్ల తరువాత 'సాహో'తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఇక 'రాధేశ్యామ్' రావడానికి మూడేళ్లు పట్టింది. ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టుకున్న ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయాయి. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ చాలా డిజప్పాయింట్ అయ్యారట. ఇదిలా వుంటే వారికి ప్రభాస్ వచ్చే ఏడాది మర్చిపోలేని ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. మూడేళ్లకు ఒక సినిమా రెండేళ్లకు ఒక సినిమా అంటూ వస్తున్న కామెంట్ లకు గట్టి షాక్ ఇవ్వబోతున్నారట. వచ్చే ఏడాది 2023లో ప్రభాస్ తన అభిమానులకు ట్రిపుల్ ట్రీట్ ఇవ్వబోతున్నారు. ప్రభాస్ నటిస్తున్న తొలి మైథలాజికల్ మూవీ 'ఆదిపురుష్' వచ్చే ఏడాది జనవరి 12న విడుదల కాబోతోంది. ఇప్పటికే రిలీజ్ డేట్ ని అఫీషియల్ గా ప్రకటించారు కూడా. 3డీ ఫార్మాట్ లో రూపొందుతున్నఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. ఇక ఈ మూవీతో పాటు 2023 సమ్మర్ లో ప్రశాంత్ నీల్ తో చేస్తున్న 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ తో చేస్తున్న 'సలార్' రిలీజ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో చేస్తున్న 'ప్రాజెక్ట్ కె' వచ్చే ఏడాది అక్టోబర్ 18 విడుదలయ్యే అవకాశం వుందని అదీ కుదరని పక్షంలో 2024 జనవరికి విడుదల కావచ్చని నిర్మాత ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఇది నిజంగా ప్రభాస్ ఫ్యాన్స్ కి ట్రిపుల్ ట్రీటే. మూడేళ్లకు రెండేళ్ల కోసారి ప్రభాస్ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూసే ప్రేక్షకులకు ఒకేసారి ఒకే ఏడాది బ్యాక్ టు బ్యాక్ మూడు క్రేజీ సినిమాలని అందించబోతుండటం నిజంగా వారికి పండగే. మరి ఈ సెలబ్రేషన్స్ ని ప్రభాస్ అభిమానులు ఏ కేంజ్ లో సెలబ్రేట్ చేసుకుంటారో వేచి చూడాల్సిందే.

# భారత్-విండీస్ మూడో టీ20 కూడా ఆలస్యం.. కారణం ఇదే..!




సెయింట్స్ కిట్స్ వేదికగా మంగళవారం జరగాల్సిన భారత్–వెస్టిండీస్ మూడో టీ20 కూడా గంటన్నర ఆలస్యంగా ప్రారంభం కానుంది. భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభం కావాల్సిన మ్యాచ్.. ఇప్పుడు 9:30 గంటలకు మొదలుకానుంది. కాగా వరుసగా రెండు మ్యాచ్లు జరగనుండడంతో ఆటగాళ్ల విశ్రాంతి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు విండీస్ క్రికెట్ తెలిపింది. కాగా భారత్–విండీస్ మధ్య జరిగిన రెండో టీ20 మూడు గంటల ఆలస్యంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. "విండీస్–భారత మధ్య మూడో టీ20 ఆలస్యంగా ప్రారంభం కానుంది. సోమవారం నాటి మ్యాచ్ ఆలస్యంగా మొదలు కావడంతో మూడో టీ20కు ముందు ఆటగాళ్లకు తగినంత విశ్రాంతి దొరికే అవకాశం కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో ఇరు జట్ల అంగీకారంతో మూడో టీ20 మ్యాచ్ను గంటన్నర ఆలస్యంగా ప్రారంభించాలని అనుకుంటున్నాము. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 12:00 గంటల(భారత కాలమానం ప్రకారం రాత్రి 9: 30 గంటలు)కు ప్రారంభమవుతుంది" అని విండీస్ క్రికెట్ బోర్డు ఓ ప్రకటనలో పేర్కొంది. బీసీసీఐ సైతం ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ఇక ఆలస్యంగా ప్రారంభమైన రెండో టీ20లో భారత్పై విండీస్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో ఐదు మ్యాచ్ల టీ20 సిరీస్ ప్రస్తుతం 1–1తో సమమైంది.

## అర్షదీప్‌లో 'ఆ' ప్రత్యేక సామర్థ్యం ఉంది.. యువ పేసర్‌ను ఆకాశానికెత్తిన టీమిండియా కోచ్

విండీస్తో జరిగిన రెండో టీ20లో కీలక సమయంలో (ఆఖరి 4 ఓవర్లలో 31 పరుగులు చేయాల్సిన దశలో) పొదుపుగా (17, 19 ఓవర్లలో 4, 6 పరుగులు) బౌలింగ్ చేసి టీమిండియాను గెలిపించేందుకు విఫలయత్నం చేసిన యువ పేసర్ అర్షదీప్ సింగ్పై బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రే ప్రశంసల వర్షం కురిపించాడు. అర్షదీప్కు ఒత్తిడిలో ప్రశాంతంగా బౌలింగ్ చేయగల ప్రత్యేక సామర్థ్యం ఉందని కొనియాడాడు. పవర్ ప్లేతో పాటు డెత్ ఓవర్లలో ఒత్తిడిని అధిగమించి సత్ఫలితాలు రాబట్టగల సత్తా అర్షదీప్కు ఉందంటూ ఆకాశానికెత్తాడు. అర్షదీప్లో ఈ సామర్థ్యాన్ని చాలాకాలంగా గమనిస్తున్నానని, రెండో టీ20లో అతను స్థాయి మేరకు రాణించడం సంతోషాన్ని కలిగించిందని అన్నాడు. భవిష్యత్తులో అర్షదీప్ టీమిండియాలో కీలక బౌలర్గా ఎదుగుతాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. టీమిండియా తరఫున మూడు టీ20లు ఆడిన అర్షదీప్ 5.91 సగటున ఐదు వికెట్లు పడగొట్టాడు. ఈ పంజాబ్ బౌలర్ స్వల్ప వ్యవధిలోనే తన అత్యుత్తమ ప్రదర్శనతో జట్టులో కీలక బౌలర్గా మారాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190